

రహ్మత్ నగర్ చౌరస్తా గ్రంథాలయం వద్ద పూజలు చేసిన రాష్ట్ర మంత్రి జి.వివేక్ వెంకటస్వామి



బల్కంపేటలోని సాయిబాబా హనుమాన్ ఆలయంలో శ్రీ వీర హనుమాన్ నవయువక సేవాదళం, బల్కంపేట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన తదితరులు



నిమ్స్ ఆస్పత్రిలో గణేశుడి వద్ద పూజలు చేసిన రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి.పద్మ, పీఆర్వో సత్యగౌడ్



మధురానగర్ కాలనీ జి-14లో పూజలు నిర్వహించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి, నిర్వాహకులు మల్లేష్‌గౌడ్, వెంగళరావునగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సన్నీగౌడ్, తదితరులు



వెంకటగిరిలో పూజలు చేసిన మాజీ పార్లమెంట్ సభ్యుడు అంజన్ కుమార్ యాదవ్, సురేందర్ యాదవ్ తదితరులు

విఘ్నేశా.. విఘ్నాలు తొలగించు



బంజారాహిల్స్‌లోని విజయగణపతి ఆలయంలో పూల అలంకరణలో స్వామివారు

గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మరోవైపు నిమజ్జనాలు, లడ్డూ వేలం పాటలు సైతం ఉత్సాహభరిత వాతావరణంలో పోటాపోటీగా జరుగుతున్నాయి. బంజారాహిల్స్‌లోని విజయ గణపతి ఆలయంలో స్వామివారికి పుష్పాలంకరణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోడ్డు నెంబర్. 14 వేంకటేశ్వరస్వామి ఆలయంలో నెలకొల్పిన భారీ గణనాథుడికి ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, కాంగ్రెస్ నాయకులు బాబానాయక్, రాములు చౌహాన్ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ క్లబ్ వద్ద కార్మికులు చేసిన అన్నదానాన్ని క్లబ్ కార్యదర్శి కిలారి రాజేష్ ప్రారంభించారు. సోమవారం భగత్‌సింగ్ కాలనీలో భగత్ సింగ్ యువసేన ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద జరిగిన లడ్డూ వేలంపాట ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. గందె అరుణ్ కుమార్ రూ.85 వేలకు లడ్డూను దక్కించుకోగా, మరో లడ్డూను రమణమ్మ రూ.60 వేలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గందె అరుణ్ కుమార్, సందీప్ యాదవ్, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


బంజారాహిల్స్/బేగంపేట/యూసుఫ్‌గూడ/బోరబండ/ఖైరతాబాద్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి)



ఎల్ఎన్‌నగర్‌లో శ్రీ వినాయక శివసేన అసోసియేషన్ గణపతి వద్ద పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకురాలు మాగంటి సునీతగోపీనాథ్, నిర్వాహకులు సత్తార్, సత్యనారాయణ, కన్నయ్య, నాయకులు సంతోష్, ఎం.డి.షబ్బీర్, ఎండీ ఫయాజ్



బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.14 వేంకటేశ్వరస్వామి ఆలయంలో నెలకొల్పిన వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ కార్పొరేటర్ బి.భారతీనాయక్, రాములు చౌహాన్ తదితరులు



ఎస్పీఆర్ హిల్స్ ప్రతిభానగర్ దివ్యాంగుల కాలనీ మండపంలో ఏర్పాటు చేసిన దశావతార గణపతి



మాతాజీనగర్‌లో పూజలు చేసిన కార్పొరేటర్ టి. మహేశ్వరి, నాయకుడు టి.శ్రీహరి తదితరులు



బీజేపీ నేత వెల్లాల రామ్మోహన్‌ను సన్మానిస్తున్న గణేశ్ ఉత్సవ సమితి నిర్వాహకులు



మోతీలాల్ నెహ్రూనగర్‌లో పూజలు చేసిన సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమ, విశాల్ సుధాం



సనత్‌నగర్‌లో పూజలు చేసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



మాదాపూర్‌లోని ధ్రువ కాలేజ్ ఆఫ్ డిజైన్ అండ్ గ్రాడ్యుయేట్ స్టుడియోలో పూజలు చేసిన విద్యార్థులు



ఖైరతాబాద్ డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో ఏర్పాటైన వినాయక మండపంలో నిర్వాహకులు



జూబ్లీహిల్స్ క్లబ్ వద్ద అన్నదానం చేస్తున్న కార్యదర్శి కిలారి రాజేష్



లడ్డూ అందుకుంటున్న గందె కిరణ్ కుమార్



మోడల్‌కాలనీలోని గణపతి మండపంలో శ్రీ మద్భగవద్గీత సంపూర్ణ పారాయణం చెబుతున్న గీతాచార్య టి.విశ్వేశ్వర్, పాల్గొన్న కాలనీవాసులు



ప్రకాశ్‌నగర్ హనుమాన్ ఆలయంలోని గణపతి మండపంలో పూజలు చేసిన బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, సీఐ ప్రసాద్‌రావు



రాజీవ్ నగర్‌లో చిన్న లడ్డూ సొంతం చేసుకున్న పల్లె హరితనాగేంద్ర కుమార్ దంపతులు



రాజీవ్ నగర్‌లో పెద్ద లడ్డూ దక్కించుకున్న పల్లె గణేశ్ కుమార్ దంపతులు

లడ్డూల వేలం

వినాయకుడి లడ్డూలు వేలం పాటల్లో లక్షలు పలుకుతున్నాయి. కల్పతరు అపార్ట్‌మెంట్లో లడ్డూ రికార్డు స్థాయిలో రూ.8.36 లక్షలు పలికింది. వినాయకుడి కండువా రూ.1.55 లక్షలు పలికింది. లడ్డూను దివ్యకిషోర్ దంపతులు దక్కించుకోగా, కండువాను బిందుభాస్కర్‌రెడ్డి దంపతులు సొంతం చేసుకున్నారు. రాజీవ్‌నగర్ కాలనీలో పెద్ద లడ్డూ రూ. 1,05,116కు పల్లె గణేశ్ కుమార్ దక్కించుకోగా, చిన్న లడ్డూను రూ.75,116కు పల్లె హరితనాగేంద్ర కుమార్ సొంతం చేసుకున్నారు.

ఎర్రగడ్డ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి)



ప్రత్యేక పూజలు చేసిన జనప్రియ అపార్ట్‌మెంట్‌వాసులు



పంజాగుట్ట ప్రతాప్‌నగర్‌లో పూజలు చేసిన ఓం యూత్ అసోసియేషన్ సభ్యులు

పెండింగ్ పనులపై దృష్టి సారించండి : మేయర్



జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో సమావేశమైన విజయలక్ష్మి

బంజారాహిల్స్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న పనులపై అధికారులు దృష్టి సారించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బంజారాహిల్స్ క్యాంప్ కార్యాలయంలో జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో ఆమె సోమవారం సమావేశమయ్యారు. బంజారాహిల్స్ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనుల్లో వేగం పెంచాలని ఆమె సూచించారు.

పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని యథాస్థానంలో ప్రతిష్ఠించాలి

పంజాగుట్ట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12 ఎమ్మెల్యే కాలనీలోని పెద్దమ్మ ఆలయాన్ని కూల్చిన ప్రదేశంలోనే తిరిగి నిర్మించే వరకు పోరాటం చేస్తామని బీజేపీ ధార్మిక సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ కరాటే కళ్యాణి అన్నారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ధార్మిక సంస్థల నాయకులతో కలిసి ఆమె మాట్లాడారు. దేవీ నవరాత్రులలోపు అధికారులు తీసుకుపోయిన పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని యథాస్థానంలో ప్రతిష్ఠించి గుడిని పున్నిర్మించాలని లేకపోతే హిందూ సంఘాలు అన్నీ ఏకమై ఉద్యమిస్తామని హెచ్చరించారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం కూడా అందజేశామని తెలిపారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు బి.హర్షవర్ధన్, వినోద్ కుమార్, మహేష్, అమర్‌నాథ్, శివశంకర్ నాథ్, అవదేశ్,మహేష్ పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పంజాగుట్ట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ బి.రాజేంద్ర కుమార్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి గాను కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, పబ్లిక్ పాలసీ అండ్ గవర్నెన్స్, కెమిస్ట్రీ సబ్జెక్ట్‌లలో ఒక్కో ఖాళీ ఉన్నాయని, ఈనెల 3వ తేదీలోపు చింతలబస్తీలోని కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాని ఆయన సూచించారు. ఈనెల 4న కళాశాలలోనే ఇంటర్వ్యూ ఉంటుందని, అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని, వివరాలకు 63014 69377లో సంప్రదించాలని ఆయన సూచించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ పి.వంశీకృష్ణ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 11కేవీ అమీర్‌పేట, ఆదిత్య ఎన్‌క్లేవ్ ఫీడర్ల పరిధిలోని ఆర్ఎస్ బ్రదర్స్, కాకతీయ మెస్, అమీర్‌పేట్ ప్రధాన రహదారి, దుర్గానగర్, ఆదిత్య బ్లాక్, వింధ్యా బ్లాక్, కుమ్మరి బస్తీ, ఇమ్రోజ్ హోటల్, ఆనంద్ బజార్, డెల్టా చాంబర్స్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● మంత్రి వివేక్ వెంకటస్వామి



ఎస్పీఆర్ హిల్స్‌లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి, చిత్రంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మేయర్ విజయలక్ష్మి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్

బోరబండ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి సూచించారు. రహ్మత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ బస్తీల్లో రూ.4.66 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్ కుమార్ యాదవ్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్పొరేషన్ల చైర్మన్లు మల్‌రెడ్డి రాంరెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి తదితరులతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్మికనగర్‌లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నకిలీ ఓట్లను తొలగించాలని, ఓట్ చోరీ కానియవద్దని కోరారు. రహ్మత్ నగర్ డివిజన్‌లో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నానని, వాటి పరిష్కారానికి రూ.20 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇందుకు రూ. 12వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. జూబ్లీహిల్స్ ప్రజలకు త్వరలో ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్ రావు పెద్దపెద్ద ఫామ్‌హౌస్‌లు కట్టుకొని, పేదల ఇళ్ల విషయం విస్మరించారని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరిట రూ.లక్ష కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ నిధులు మొత్తం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికే కేటాయించాలని ఎం.డి.అజారుద్దీన్‌ను మంత్రి కోరారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్, ఉప కమిషనర్ రజనీకాంత్‌రెడ్డి, కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎం.డి.అసదుద్దీన్, బి.భవానీశంకర్ వి.నవీన్ యాదవ్, గ్యార నాగరాజు, జె.పి.జ్ఞానేశ్వర్, అండాలు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం పెంపు



జోనల్ స్థాయి ఆటల పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, కార్పొరేటర్లు

యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, పి.విజయారెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు వి.నవీన్ యాదవ్ అన్నారు. డివిజన్ పరిధి పోలీస్ గ్రౌండ్‌లో హైదరాబాద్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ ఖైరతాబాద్ జోనల్ స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలను వారు విద్యాశాఖ అధికారులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారుడు ప్రదర్శించిన క్రీడాస్ఫూర్తి ఎప్పటికీ నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. స్థానిక క్రీడాకారుడు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప విద్యాధికారులు శామ్యూల్ రాజ్, మల్లయ్య, వికారుద్దీన్, ఉపాధ్యాయులు నరసింహ పీఈటీలు పాల్గొనగా విశ్వేశ్వరరావు, శ్రీదేవి పోటీలు నిర్వహించారు.

శివాజీనగర్ బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి



ఛత్రపతి శివాజీ నగర్‌లో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న దీపక్‌రెడ్డి

ఎర్రగడ్డ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఛత్రపతి శివాజీ నగర్ బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎర్రగడ్డ డివిజన్‌లోని ఛత్రపతి శివాజీ నగర్‌లో సమస్యలపై పోరాటం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బస్తీలోని అన్ని ప్రాంతాల్లో తిరిగి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సుమారు 15 సంవత్సరాల క్రితం నిర్మించిన ఛత్రపతి శివాజీ నగర్‌లోని జేఎన్ఎన్‌యూఆర్ఎం క్వార్టర్స్ కొన్ని శిథిలావస్థకు చేరాయని, కొన్ని ప్రాంతాల్లో మెట్లు కూడా కూలిపోయాయని, ఎవరూ పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపించారు. బస్తీలోని అన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ నీరు పొంగుతోందని, తాగునీరు సరఫరా కావడం లేదని, రోడ్లు గుంతలమయంగా ఉన్నాయని చెప్పారు. సంబంధిత మున్సిపల్, వాటర్ వర్క్స్ అధికారులతో దీపక్‌రెడ్డి ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రేమ్ కుమార్, దర్శనం నాగేశ్వరరావు, దేరంగుల ప్రసన్న, ఈదులకంటి రాజేష్, బొట్టు విజయకుమార్, జ్యోతి, చారి, మల్లేష్ పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడి జయంతి



కేసీ గుప్తా విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్

ఖైరతాబాద్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వాసవీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత కేసీ గుప్తా జయంతి సందర్భంగా ఖైరతాబాద్ వాసవీ కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు ఆర్థిక సాయం,స్కాలర్‌షిప్‌లు అందజేశారు. కార్యక్రమంలో సేవా కేంద్రం మాజీ అధ్యక్షుడు కొండె మల్లిఖార్జున్, ప్రతినిధులు అశోక్ కుమార్, రవికుమార్, వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

యూసుఫ్‌గూడ/బంజారాహిల్స్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం వెంకటగిరిలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలకు స్వర్గీయ పీజేఆర్ ఎంతో సేవ చేశారని, బస్తీల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌డి.నజీముద్దీన్, లియాకత్ అలీ, సుమన్ ఠాకూర్, రంజిత్‌రెడ్డి, కిశోర్ నాయుడు, సలీం ఖాన్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన అజారుద్దీన్‌ను బంజారాహిల్స్‌లోని నివాసంలో కాంగ్రెస్ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు.

కార్మిక సంక్షేమ బోర్డులో అవినీతి

పంజాగుట్ట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కార్మిక శాఖ, భవన, ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డులో జరుగుతున్న అవినీతి, సర్వీస్ రూల్స్ ఉల్లంఘనపై వెంటనే చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ(ఎన్.హెచ్.ఆర్.సీ) స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు బత్తుల రాజశేఖర్, ద్యాగటి హరీష్ డిమాండ్ చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డులో 12 సంవత్సరాలకు పైగా ఓ అధికారి అదే పోస్టులో కొనసాగుతున్నారని ఆరోపించారు ఉన్నతాధికారులు మారుతున్నా ఈ అధికారి మారకుండా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. సమావేశంలో కమిటీ నాయకులు ఎం.గణేశ్, బి.సంపత్ పాల్గొన్నారు.

దేశభక్తిని పెంచేందుకు కృషి చేయాలి

బంజారాహిల్స్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే చిన్నారుల్లో దేశభక్తిని పెంచేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆర్మీ రిటైర్డ్ కల్నల్ వెంకట రామరాజు పిలుపునిచ్చారు. అను మ్యూజిక్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఫిలింనగర్‌లోని ఫిలింఛాంబర్‌లో సోమవారం భక్తి, దేశభక్తి గీతాలాపన కార్యక్రమం జరిగింది. చిన్నతనం నుంచి పిల్లల్లో దేశభక్తిని, జాతీయ భావాలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అకాడమీ ఫౌండర్ పూర్ణిమ తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ మమత, సైంటిస్ట్ విజయప్రసాద్, గోవర్ధన్, సుమవాణి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364

క్రీడా నైపుణ్యాలను పెంచేందుకు కృషి : ఎమ్మెల్యే గణేశ్

సికింద్రాబాద్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ జింఖానా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 69వ స్కూల్ గేమ్స్ (కబడ్డీ, ఖోఖో)ను సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వం కూడా క్రీడలకు ప్రాధాన్యతనిస్తున్నదని, స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పి పిల్లల్లో క్రీడా నైపుణ్యాలను పెంచేందుకు కృషి చేస్తుందన్నారు. సీఎం బడ్జెట్‌లో క్రీడలకు అధిక కేటాయింపులు చేశారని, 2036వ సంవత్సరంలో నిర్వహించనున్న ఒలింపిక్ క్రీడల్లో 2 ఈవెంట్లను తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రియదర్శిని, జిల్లా స్పోర్ట్స్ అధికారి సుధాకర్, డిప్యూటీ ఈఓ గుండప్ప, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ప్రసన్న, మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పరిచయ కార్యక్రమం

ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి తరఫున పోటీ చేస్తున్న రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పరిచయ కార్యక్రమంలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్‌ను పరిచయం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి
- సికింద్రాబాద్, ఆంధ్రజ్యోతి



నిమజ్జనానికి తరలివస్తున్న భక్తులు

జోరుగా మట్టి వినాయకుల నిమజ్జనాలు

చిలకలగూడ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన కృత్రిమ కొలనులలో మట్టి వినాయకుల నిమజ్జనం జోరుగా సాగుతుంది. జీహెచ్‌ఎంసీ భక్తుల సౌకర్యార్థం మట్టి, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నిమజ్జనం చేయడానికి వేర్వేరుగా కొలనులు ఏర్పాటు చేశారు. మున్సిపల్ సిబ్బంది పత్రి, ఆకులు వేరుచేసి ఎప్పటి కప్పుడు తరలించటానికి చర్యలు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు.


రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులతో మాట్లాడుతున్న రైల్వేబోర్డు సభ్యుడు కొల్లి నాగేశ్వర్‌రావు

ప్రయాణికుల సమస్యలపై చర్చిస్తా


సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఉన్న రైలు సమస్యలపై ఈ నెల 3న జరిగే రైల్వే జీఎం సమావేశంలో చర్చిస్తానని రైల్వే బోర్డు సభ్యుడు కొల్లి నాగేశ్వర్‌రావు తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆయన సందర్శించి ప్రయాణికుల వద్దకు నేరుగా వెళ్లి రైలు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికుల సౌకర్యమే ధ్యేయంగా ఈ నెల 3న సికింద్రాబాద్ రైల్ నిలయంలో జరిగే రైల్వే జీఎం సమావేశంలో జీఎం దృష్టికి తీసుకొస్తానన్నారు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి చర్లపల్లి రైల్వేస్టేషన్‌కు లోకల్ రైలు నడపాలని ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. రైల్వే బోర్డు సభ్యుడి వెంట ఆర్పీఎఫ్ పోలీసులు స్టేషన్‌మాస్టర్లు పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : రైల్వే రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 8వ వేతన కమిషన్, 6వ సీపీఓ తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ 19న సికింద్రాబాద్ రైల్ నిలయం ఎదుట పెద్ద ఎత్తున భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నామని దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి పి.రవీందర్ తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వే ఉద్యోగుల న్యాయమైన పెండింగ్ డిమాండ్ల వెంటనే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా రైల్వే కార్మికుల అభివృద్ధి కోసం త్యాగం చేసిన అమరులకు నివాళులర్పిస్తూ ఉద్యోగుల సంక్షేమం, న్యాయమైన హక్కుల సాధన కోసం వేలాది మంది రైల్వే ఉద్యోగులు ఈ భారీ ప్రదర్శనలో పాల్గొంటారన్నారు. ఈ ప్రదర్శనకు రైల్వే కార్మికులు ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన సూచించారు.

గణనాథుడికి లక్ష పుష్పార్చన

చిలకలగూడ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): అకీషా ఫౌండేషన్, బీజేపీ సీనియర్ నాయకుడు బండపల్లి సతీష్ ఆధ్వర్యంలో చిలకలగూడ మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం లక్ష పుష్పార్చన నిర్వహించారు. వివిధ రకాల పూలతో అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేష్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


లక్ష పుష్పార్చనలో గణనాథుడు


లక్ష పత్రి బిల్వార్చన పూజా కార్యక్రమంలో పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు

గణపతికి లక్ష పత్రి బిల్వార్చన

మారేడుపల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ వైడబ్ల్యూసీపీ వద్ద ఆదర్శ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం లక్ష పత్రి బిల్వార్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. 21 అడుగుల గణనాథుని ముందు 111 కిలోల లడ్డును ఏర్పాటు చేశారు. భక్తులకు గణేశుడి లడ్డూను వేలంపాట ద్వారా కాకుండా లక్కీ డ్రా ద్వారా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డి.ముత్యాలు, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేష్, కోశాధికారి పి.మహేష్, కమిటీ ముఖ్య ప్రతినిధులు ఎం.నరసింహా గౌడ్, యు.మల్లేష్, ఎం.స్వామి, ఎం.శీను, పి.అశోక్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


రసూల్‌పురాలో గణేశునికి పూజలు నిర్వహించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు


మేడిబావిలో వినాయక మండపంలో పూజలు చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి తదితరులు


బోయినపల్లి రాణాప్రతాప్ యువసేన గణపతి మండపంలో పూజలు చేసిన కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్

గణేశుడికి ఘన పూజలు

ఘనంగా నవరాత్రులు, అన్నదానాలు, నిమజ్జనోత్సవాలు

బోయినపల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : బోయినపల్లి ప్రాంతంలో నవరాత్రోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అదేవిధంగా నిమజ్జన కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. కంటోన్మెంట్ ప్రాంతంలో బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 285 గణేష్ మండపాలు ఏర్పాటు చేసి గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు, అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా బోయినపల్లి పోలీస్ స్టేషన్ వద్ద రాణాప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో జంపన ప్రతాప్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన గణపతి మండపానికి కిలోన్నర బంగారం, ఐదు కిలోల వెండితో చేసిన అలంకరణ ఆకర్షణగా నిలిచింది. ఈ క్రమంలో కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ విద్య గణపతిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పట్టణంలోని వాయునగర్, శ్రీబోలా శంకర ఆలయం, కట్టెల మండి, బాపూజీ నగర్, నేతాజీ నగర్, జయనగర్, సంజీవయ్య కాలనీ, కంసారి బజార్ ప్రాంతాలతో పాటు, వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథులకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, జంపన ప్రతాప్, బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద, మల్లిఖార్జున్‌లు పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు సహకరిస్తూ గణనాథుడిని నెలకొల్పినట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఆదివారం వరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని 79 గణపతులు నిమజ్జనం పూర్తి కావడం జరిగిందని, సోమవారం మరో 26 విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్లనున్నట్లు బోయినపల్లి ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజు వెల్లడించారు. నిమజ్జనం పూర్తయ్యేవరకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జాగ్రత్తలు తీసుకోవాలి



నిర్వాహకులు మండపాల్లో పూజలు అందుకున్న గణనాథుల ఊరేగింపులో, నిమజ్జనాల సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. టపాకాయలు కాల్చడం చేయవద్దని, కరెంట్ తీగల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు సాగాలి. - ఏసీపీ గోపాల్ కృష్ణమూర్తి

సీతాఫల్‌మండి, బౌద్ధనగర్‌లో..

బౌద్ధనగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో ఏర్పాటుచేసిన మండపాల్లో ఆరో రోజు లంబోధరుడు ప్రత్యేక పూజలందుకుంటున్నాడు. మేడిబావిలో డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, కనకట్ల హరి తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. సీతాఫల్‌మండి టీఆర్‌టీ కాలనీలో టీఆర్‌టీ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో అష్టసిద్దిబుద్ధి వినాయకుడు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. ఈ మండపాన్ని మంగళవారం రాత్రి ప్రముఖసినీ హీరో మంచు మనోజ్ దంపతులు సందర్శించనున్నారు. బౌద్ధనగర్ నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నృసింహస్వామి గణనాధుడు మండపానికి భక్తులు పోటెత్తున్నారు.


బౌద్ధనగర్‌లో నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నృసింహస్వామి వినాయకుడు


అడ్డగుట్ట లంబాడిబస్తీలో బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం


మెట్టుగూడ డివిజన్ చింతబావిలో ఏర్పాటు చేసిన గణనాథుడికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దిశ కమిటీ సభ్యురాలు శారదా మల్లేష్, ఆదర్శ్‌కుమార్ తదితరులు
- చిలకలగూడ, ఆంధ్రజ్యోతి


బన్సీలాల్‌పేట్ డివిజన్ ఐడీహెచ్ కాలనీలో ఫైవ్ స్టార్ ఫ్రెండ్స్ 31 సంవత్సరాలుగా వినాయక మండపం ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకుడు అంగమత్తు శ్రీనివాస్‌ని శాలువతో సత్కరిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.
- పద్మారావునగర్, ఆంధ్రజ్యోతి


కంటోన్మెంట్ ఒకటో వార్డులోని గణపతికి పూజలు నిర్వహించిన జక్కుల మహేశ్వర్ రెడ్డితో స్థానిక మహిళలు


తుకారాంగేట్ సాయినగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు


బోయినపల్లి సాయి పద్మజ ఎవెన్యూ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు

మూడువేల పడకలకు అప్‌గ్రేడ్ చేయాలి

- గాంధీ ఆస్పత్రిని సందర్శించిన పీవైఎల్ నాయకులు

అడ్డగుట్ట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : గాంధీ ఆస్పత్రిని మూడువేల పడకల వరకు అప్‌గ్రేడ్ చేయాలని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. సోమవారం సంఘం ప్రతినిధులు గాంధీ ఆస్పత్రిని సందర్శించి రోగుల నుంచి వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో రోగుల సౌకర్యంగా మూడు వేలకు పైగా పడకలను పెంచాలని కోరారు. ప్రతిరోజు ఓపీకి రెండువేల మందితో పాటు చికిత్స పొందుతున్న రెండు వేలమంది ఉన్న ఆస్పత్రిలో సరైన వైద్య సేవలు లేకపోవడంతో రోగులతో పాటు సహాయకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే అత్యవసర విభాగంలో బ్లాక్ ఇతర ఓపీ బ్లాకులను సందర్శించామని ఇక్కడ ఉన్న అరకొర వైద్య సౌకర్యాలపై సూపరింటెండెంట్ రాజకుమారి దృష్టికి తీసుకొచ్చామన్నారు. రేడియాలజీ విభాగంలో ఉన్న స్కానింగ్ యంత్రాల్లో ఒకటే పనిచేయడంతో రోగులకు 15 రోజుల వరకు స్కానింగ్‌లకు రిపోర్టులకు వాయిదా డేట్లు ఇస్తున్నారు. ఓపీలో సరిపడ కౌంటర్లు లేకపోవడంతో రోగులు తిరిగి ఇంటికి వెళ్లలేక అత్యవసర విభాగాలకు వెళుతుంటే, అక్కడి వైద్యులు ఓపీకి వెళ్లాలని సూచిస్తున్నారు. రోగుల సమస్యలపై సూపరింటెండెంట్‌కు నివేదిక అందించి ఆమె దృష్టికి తీసుకొచ్చామన్నారు. ఆస్పత్రిని సందర్శించిన వారిలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్, సభ్యులు కొల్లూరు భీమేష్, కుంబోజీ కిరణ్, మల్లేష్, శ్రీనివాస్, బాలు, రాజు, సాయి, అంజి, రాము, అశోక్, వెంకటేష్‌లు ఉన్నారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

మారేడుపల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పనిచేస్తాయని మాల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం మోండా డివిజన్ పరిధి ఓల్డ్ మారేడుపల్లిలో రూ.61లక్షల 50 వేల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి జీహెచ్‌ఎంసీ ప్రత్యేక నిధులతో బస్తీ, కాలనీలోని అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తాము చేపట్టిన పనులతో ఓల్డ్ మారేడుపల్లి నుంచి ఎరుకల బస్తీ కమ్యూనిటీ హాల్ వరకు సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక, సీనియర్ నాయకులు సర్వేష్, టోపి శంకర్, భానుకా మల్లిఖార్జున్, సి.బద్రీనాథ్, సి.సంతోష్ యాదవ్, పిట్ల నాగేష్, నాగేష్ యాదవ్, గౌరీ శంకర్, నందికంటి రవి, ఏఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీగణేష్, కార్పొరేటర్ కొంతం దీపిక


బీసీఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

కేంద్ర ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి లేదు

- బీసీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సైదులు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వానికి బీసీలపై ఎటువంటి చిత్తశుద్ధి లేదని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్(బీసీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు సైదులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయం ముట్టడికి బయలుదేరిన బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఇతర విద్యార్థి సంఘాల నాయకులను ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ వద్ద పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో తెలంగాణ బీజేపీ ఎంపీలు విఫలమయ్యారన్నారు. రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పిస్తూ 9వ షెడ్యూల్‌లో చేర్చకుండా బీజేపీ బీసీలకు ద్రోహం చేస్తోందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం 2019లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను అమలు చేసిన విధంగానే, తెలంగాణలో బీసీ 42శాతం బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ చైర్మన్, మాజీ ఐఏఎస్ టి.చిరంజీవులు అరెస్టు అయిన వారిని కలిసి సంఘీభావం తెలిపారు.

ఎమ్మెల్యే మర్రిని కలిసిన బ్రాహ్మణ సంఘాలు

మల్కాజిగిరి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డిని వివిధ బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే బ్రాహ్మణ సంఘాలకు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు నియోజకవర్గంలో వారికి స్థలం కేటాయించాలని కోరుతూ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం సమర్పించిన విషయం విధితమే. వారికి స్థలంతో పాటు ఓ భవనం అవసరమని భావించిన ఎమ్మెల్యే బ్రాహ్మణ సంఘాలకు అండగా నిలువడంతో పలు బ్రాహ్మణ సంఘాలు ఎమ్మెల్యేకు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధికి నిధులు కేటాయించండి

మల్కాజిగిరి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన అసెంబ్లీలోని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖామంత్రి బట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని కోరారు.


ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు


నేతాజీనగర్ సవరాలబస్తీలో అన్నదానం చేస్తున్న ఆదినారాయణ తదితరులు

సవరాలబస్తీలో అన్నదానం

బౌద్ధనగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నేతాజీనగర్ సవరాలబస్తీలో జై భజరంగ్‌దళ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వాహకుడు పొగర్తి వెంకట్ ఏర్పాటుచేసిన మండపం వద్ద నిత్యాన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం సవరాలబస్తీ సంక్షేమసంఘం నాయకుడు పొగర్తి ఆదినారాయణ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. 16 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వినయ్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపానికి గురైన మహిళ అదృశ్యం


బొంబాయి శాంత (ఫైల్)

బౌద్ధనగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భర్త మృతి చెందటంతో మనస్తాపానికి గురైన భార్య అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. నారాయణపేట కోస్గి ప్రాంతానికి చెందిన బొంబాయి బాబుకు కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్ కావటంతో చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో అతడికి సహాయకురాలిగా భార్య బొంబాయి శాంత(28) ఉంది. ఆగస్టు 29న గాంధీ ఆస్పత్రిలో అతడు మృతి చెందటంతో మనస్తాపానికి గురైన భార్య, కుమార్తె బి.కార్తీకలు ఆస్పత్రి నుంచి అదృశ్యమయ్యారు. ఆగస్టు 30న కుమార్తె కార్తీకను బంధువులు వెతికి పట్టుకున్నారు. శాంత ఆచూకీ తెలియకపోవటంతో తన చెల్లెలు కనిపించటం లేదని అన్నయ్య ఎం.నర్సప్ప ఆదివారం రాత్రి చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యం


నాగలక్ష్మి (ఫైల్)

బౌద్ధనగర్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భర్తకు సహాయకురాలిగా ఉన్న భార్య అదృశ్యమైన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పోతారం గ్రామానికి చెందిన వేముల సత్యం అనారోగ్యానికి గురికావటంతో ఆగస్టు 25న చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. సత్యంకు సహాయకురాలిగా భార్య నాగలక్ష్మి(55), బావమరిది సంతోష్‌లున్నారు. ఆమెకు కల్లు తాగే అలవాటు ఉంది. ఆగస్టు 27న నాగలక్ష్మి ఆస్పత్రి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఆమె కోసం పలుచోట్ల గాలించిన ఫలితం లేకపోవటంతో తన అత్తయ్య కనిపించటం లేదని అల్లుడు జి.శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఓయూలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (హెచ్‌సీడీసీ) ఆధ్వర్యంలో అరాజెన్ లైఫ్ సైన్సెస్ సంస్థ ఎంఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ) విద్యార్థుల కోసం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను సోమవారం సీఎఫ్ఆర్‌డీ భవనం, ఇ-క్లాస్‌రూమ్, ఓయూ క్యాంపస్‌లో నిర్వహించింది. ఈ డ్రైవ్‌ను హెచ్‌సీడీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.విజయ చరణ్, సంస్థ సీనియర్ హెచ్ఆర్ అధికారులు ప్రారంభించారు. అభ్యర్థులు ఎంపిక ప్రక్రియలో విజయాన్ని సాధించి, విజయవంతమైన వృత్తి మార్గాన్ని ఏర్పరచుకోవాలని ప్రొఫెసర్ విజయ చరణ్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులకు అందించినందుకు అరాజెన్ లైఫ్ సైన్సెస్ సంస్థకు హెచ్‌సీడీసీ, కోఆర్డినేటర్ డాక్టర్ సూర్యవల్లి కృతజ్ఞతలు తెలిపారు. డ్రైవ్‌లో 100 మంది కి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. నియామక ప్రక్రియలో ప్రి-ప్లేస్‌మెంట్ టాక్, రాత పరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూలు జరిగాయి. నియామక ఫలితాలను త్వరలో ప్రకటించనున్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
జి.అంజయ్య: 9985921364